30 రోజుల్లో ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఫిబ్రవరి 28 : పెండింగ్‌లో ఉన్న 70వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను 30 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్‌పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్ అధికారులు కలిసి బృందంగా పనిచేస్తేనే ఎల్ఆర్ఎస్‌లో పురోగతి సాధ్యమన్నారు. శనివారం అదనపు కలెక్టర్, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 70వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉందని, ప్రతిరోజు ఎంత మేరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చో పరిశీలించి, ప్రతి బృందానికి లక్ష్యాలు నిర్దేశించాలని కలెక్టర్ సూచించారు. 9 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను జిల్లాలో ఆమోదించామన్నారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ లేనిపక్షంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ఉంటుందని, నిర్మాణాలకు అనుమతి ఉండదని వారిని ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 5 నుంచి 25వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డీపీవో ఆశాలత, డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఆర్డీవోలు నరసింహారావు, ఎల్.రాజేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, పోలీస్ కమిషనర్

ఉద్యోగుల సేవలు మరువలేనివి..

ప్రభుత్వ ఉద్యోగుల సేవలు మరువలేనివని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన 15మంది అధికారులు, సిబ్బందికి కలెక్టరేట్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబంతో అధిక సమయం గడపాలని సూచించారు. అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలోచనలతోనే ఆవిష్కరణలు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 28 : నేటి సమాజంలో మనం చూసేవన్నీ ఒకప్పుడు ఆలోచనలతోనే ఆవిష్కరణ అయ్యాయని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఐడియాథాన్‌కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో వనరుల కొరత వల్ల ఆలోచనలు అమలుకు నోచుకోలేకపోయాయని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని, ఇంటర్నెట్ యుగంలో ప్రపంచం ఓ కుగ్రామంలా మారిందన్నారు. వచ్చిన ఆలోచనపై పట్టుదలతో అడుగులు వేస్తే విజయం సిద్ధిస్తుందన్నారు. జిల్లా స్థాయిలో 10 కళాశాలలు పాల్గొనగా 313 ఆలోచనలు పంపారని, అందులో 56 ఎంపిక చేయగా 186 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు టాస్క్ మేనేజర్ దినేష్, బాలు ప్రవరాఖ్య తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ రాజ్‌కుమార్, అర్జున్, శ్రీరామ్ సంకీర్త్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

నూతన ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని, శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. ఖమ్మం నగరంలోని రిక్కాబజార్, ఎన్ఎస్‌సీ కెనాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో డీఎస్సీ-2024లో ఉద్యోగాలు సాధించిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని కలెక్టర్, డీఈవో సోమశేఖరశర్మతో కలిసి సందర్శించారు. ప్రేమతో విద్యబోధన చేయాలని, ఉద్యోగంలో చేరినప్పుడు ఎంత ఉత్సాహంతో ఉన్నారో, ఉద్యోగ విరమణ వరకు కూడా అలాగే ఉండాలని సూచించారు. ప్రతి సబ్జెక్ట్‌కు నలుగురు రిసోర్స్‌పర్సన్స్ శిక్షణ ఇస్తున్నారు. కోర్సు డైరెక్టర్‌గా కేవీ శైలజాలక్ష్మి, అర్బన్ ఎంఈవో, కోఆర్డినేటర్ ఏఎంవో కేశవపట్నం రవికుమర్, ఆర్‌పీగా కృష్ణారావు వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు

ఖమ్మం, ఫిబ్రవరి 28 : ఖమ్మం నగరంలోని రమణగుట్ట ప్రాంతంలో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాంగ్రెస్ కార్పొరేటర్ భర్త కాజేస్తున్నారని, ఉన్నతాధికారులు కలుగజేసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రమణగుట్ట ప్రాంతంలో 2016లో తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో సర్వేనెంబర్ 64లో ప్రాథమిక పాఠశాలకు 7 గుంటల భూమి, కమ్యూనిటీహాల్‌కు 6 గుంటల భూమిని కేటాయించి ఖమ్మం మున్సిపాలిటీకి అప్పగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ భూములను స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్ భర్త ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఇదే ప్రాంతంలో గ్రేవీ యార్డు కోసం 2 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని, ఆ స్థలాన్ని కూడా ఆక్రమించి ప్లాట్లు చేసి విక్రయిస్తున్నాడని నాగరాజు పేర్కొన్నారు.

భవితకు పునాది విద్య

ఖమ్మం, ఫిబ్రవరి 28 : సమాజ ప్రగతికి, మనిషి భవితకు విద్య పునాది అని, విద్య ద్వారానే జగతి ప్రగతి మార్గాన పయనిస్తుందని బాలాజీనగర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సూర్యదేవర అజిత అన్నారు. శుక్రవారం బాలాజీనగర్ ఉన్నత పాఠశాల పదో తరగతికి చెందిన 24మంది విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు వారు పరీక్షల సామగ్రి అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్యాంసుందర్, రాములు, భారతి, కస్తూరిగాంధీ, ఝాన్సీ రాణి, రాజశేఖర్, కైలాసరావు, నాగిరెడ్డి, శేఖర్ బాబు, రజియాభాను, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరీక్షాసామగ్రితో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఎస్కార్ట్‌తో ప్రశ్నాపత్రాలను కేంద్రాలకు తరలించాలి

మాట్లాడుతున్న డిప్యూటీ సెక్రటరీ యాదగిరి, డీఐఈవో రవిబాబు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 28 : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను పోలీస్‌స్టేషన్ల నుంచి కేంద్రాలకు ఎస్కార్ట్‌తో తరలించాలని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ యాదగిరి, డీఐఈవో కె.రవిబాబు సూచించారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్‌లో సీఎస్, డీవోలతో సమావేశం నిర్వహించారు. ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్స్‌కు అనుమతి లేదని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా వసతులు కల్పించాలని సీఎస్, డీవోలను ఆదేశించారు. కార్యక్రమంలో డెక్ సభ్యులు కుతుంబాక శ్రీనివాసరావు, సింహాచలం, వీరభద్రరావు, హైపవర్ కమిటీ విజయకుమారి, శంకర్ పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణతో చిచ్చు పెడుతున్నారు'

ముదిగొండ, ఫిబ్రవరి 28: ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలు, మాదిగల మధ్య పాలకులు చిచ్చు పెడుతున్నారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆరోపించారు. ముదిగొండలో శుక్రవారం నిర్వహించిన సంఘం ఉమ్మడి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలలకు అన్యాయం చేస్తూ వర్గీకరణకు మద్దతిస్తే ప్రభుత్వాలను దింపేందుకూ వెనకాడబోమని స్పష్టం చేశారు. ఆ సంఘం నాయకులు అశోద భాస్కర్, ఉండేటి శ్రీనివాసరావు, వేల్పుల శ్రీరాములు, వేల్పుల లక్ష్మణ్‌రావు, బీజీ క్లైమెంట్ తదితరులు పాల్గొన్నారు.

'బేటీ బచావో - బేటీ పడావో' దశాబ్ది ఉత్సవాలు

ముదిగొండ, ఫిబ్రవరి 28: 'బేటీ బచావో – బేటీ పడావో' దశాబ్ది ఉత్సవాలను ముదిగొండలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త నస్రీన్ మాట్లాడుతూ 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' గురించి చిన్నారులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారులను చదవించాలని, పనులకు పంపించకూడదని సూచించారు. చిన్నాల సమస్యలపై 1098కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

మధిరలో కొనసాగుతున్న వైద్యశిబిరం

మధిర, ఫిబ్రవరి 28 : మహాశివరాత్రి సందర్భంగా మధిర జాతరలో ఈ నెల 26న ప్రారంభించిన వైద్యారోగ్య శాఖ వైద్య శిబిరం కొనసాగుతోంది. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బీ.సాయిపృథ్విరాజ్‌నాయక్ ఆధ్వర్యంలోని వైద్య బృంద సభ్యులు శుక్రవారం కూడా ఇక్కడి భక్తులకు, స్థానికులు వైద్య పరీక్షలు చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లముడి వెంకటేశ్వర్లు, డాక్టర్ పృథ్వి, పీపీ యూనిట్ వైద్యులు మణిహర్షిత్, నిరోషా, హేమలత, జాహ్నవి, డాక్టర్ రామ్మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

'పాడి ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యం'

మధిర, ఫిబ్రవరి 28: పాడి ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యంగా పశు సంవర్ధకశాఖ ముందుకు సాగుతోందని పశువైద్య అధికారి హేమకుమారి అన్నారు. మండలంలోని తొర్లపాడు గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పాల ఉత్పత్తి పెంపుదల పోటీల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పాడి రైతులు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, గోపాలమిత్ర వెంకటకృష్ణ, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ

ఖమ్మం, ఫిబ్రవరి 28 : జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) లక్ష్యమని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాంనారాయణ పేర్కొన్నారు. యూనియన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్పీ మీటింగ్ హాల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమం యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సామినేని మురారి, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మైసా పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ ఆరు దశాబ్దాలకు పైబడి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ కృషి చేస్తున్నదన్నారు. ఒకేరోజు వంద మందికి పైగా జర్నలిస్టులు సభ్యత్వాలు అందుకున్నారు. సమావేశంలో జర్నలిస్టులు పురుషోత్తం, మురళీ కృష్ణ, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేశ్, జనార్దనాచారి, వేణుగోపాలరావు, కళ్యాణ్ చక్రవర్తి, బసవేశ్వరరావు పాల్గొన్నారు.

గోశాలలకు దాణా వితరణ

రఘునాథపాలెం, ఫిబ్రవరి 28 : ఖమ్మం నగరానికి చెందిన స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నగరలోని పలు గోశాలలకు దాణా వితరణ చేశారు. ట్రస్ట్ బాధ్యులు తూములూరి లక్ష్మీనర్సింహారావు, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, పెనుగొండ సాయికుమార్, సుంకర యల్లారావు, భద్రయ్య, రమణ, మురళీ, శ్రీనివాసరావు, రమేశ్ పాల్గొన్నారు.

సీబీఎస్ఈ ఆధ్వర్యంలో టీచర్లకు శిక్షణ

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 28 : ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ పాఠశాలలో సీబీఎస్ఈ ఢిల్లీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 14 సెంట్రల్ స్కూల్స్‌కి చెందిన ఉపాధ్యాయులకు రిసోర్స్‌పర్సన్‌తో రెండురోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. 14 స్కూల్స్ నుంచి 65మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సీబీఎస్ఈ ఆర్‌పీలుగా జితేందర్ భట్టి, బీఆర్ ప్రసన్నకుమార్, సునీర్‌నాగి శిక్షణ కల్పిస్తున్నట్లు హార్వెస్ట్ ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి తెలిపారు.

నానో యూరియా, డీఏపీపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డీఏవో పుల్లయ్య

రఘునాథపాలెం, ఫిబ్రవరి 28 : ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం నగరంలో నానో యూరియా, డీఏపీలపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ రైతులు నానో ఎరువుల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఇఫ్కో కంపెనీ అందిస్తున్న డ్రోన్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ సునీత, ఇఫ్కో మేనేజర్ నాగార్జున, జిల్లా ఎరువుల అసోసియేషన్ అధ్యక్షుడు నాగేంద్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన డీలర్లు పాల్గొన్నారు.

'యాక్షన్ టెసా' దేశంలోనే నెంబర్‌వన్

రఘునాథపాలెం, ఫిబ్రవరి 28 : యాక్షన్ టెసా సంస్థ భారతదేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై జనార్దన్‌రెడ్డి అన్నారు. కార్పెంటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టెసా సలామ్ అనే నినాదాన్ని కార్పెంటర్స్‌కి అంకితంచేయాలని నిర్ణయించారు. యాక్షన్ టెసా కంపెనీ అధికార ప్రతినిధి శ్రీనివాస్, ప్లైవుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, సంస్థ ఏరియా మేనేజర్ దేవుల పల్లి నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

అయోడిన్ లోపంపై అవగాహన

అయోడిన్ లోపంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం, ఫిబ్రవరి 28 : ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధి వేపకుంట్ల జడ్పీ హైస్కూల్‌లో అయోడిన్, పౌష్టికాహార లోపంతో కలిగే సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంస్థ కో-ఆర్డినేటర్ నాగఫడి పాల్గొని ప్రతి ఉదయం విద్యార్థులు తప్పక బ్రేక్ ఫాస్ట్ చేయాలని, కూరగాయలు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. జంక్ ఫుడ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. రాగిజావ, పప్పులతో శరీరానికి ప్రోటీన్స్ లభిస్తాయని వివరించారు. అయోడిన్ లోపం కారణంగా గాయిటర్ వ్యాధి వస్తుందని, మెడ వద్ద లావుగా తయారవుతుందన్నారు. హెచ్ఎం నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు సునీత, స్వప్న, నవీన్, ఉపేందర్, కళాకారులు పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తిలో క్రీడా పోటీలు ప్రారంభం

క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 28: స్థానిక సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే క్రీడా పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి ప్రారంభించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిరెడ్డి రఘుపతిరెడ్డి మాట్లాడుతూ వాలీబాల్, క్రికెట్, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలను బాలురు, బాలికలకు విడివిడిగా నిర్వహిస్తామన్నారు. రాజ్యసభ్యులు, సాయిస్ఫూర్తి కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విత మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రీడానైపుణ్యంతో పాటు, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు, అన్ని బ్రాంచ్‌ల విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఇళ్ల సమస్యపై సీఎంను కలుద్దాం..

- టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ
- దశలవారీ పోరాటాలు చేద్దాం : ఆకుతోట ఆదినారాయణ
- అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : పల్లా కొండల్‌రావు

ఖమ్మం, ఫిబ్రవరి 28 : ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై త్వరలోనే సీఎంకు కలుద్దామని టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ అన్నారు. శుక్రవారం నగరంలోని జడ్పీ అతిథి గృహంలో జరిగిన జిల్లా కేంద్ర పాత్రికేయుల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తూ జీవో జారీ చేస్తే.. ప్రస్తుత ప్రభుత్వం వాటిని మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. జిల్లాకు చెందిన మంత్రి సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు తదితర సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ మాటాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలను సాధించేందుకు దశలవారీ పోరాటాలే శరణ్యమన్నారు. నగరంలోని జర్నలిస్టుల్లో అర్హులైన వారందరికి హౌజింగ్ సొసైటీ సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండల్‌రావు మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలాసార్లు మంత్రులను కలిశామని, అయినా పట్టించుకోవడం లేదన్నారు. టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాటేటి వేణుగోపాల్‌రావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు మైసా పాపారావు, కోశాధికారి వై.సాంబశివరావు, డైరెక్టర్ పీవీ సత్యనారాయణతోపాటు పాత్రికేయులు మైనొద్దీన్, నామ పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ, ఎం.ఉపేందర్, గుద్దేటి రమేశ్‌బాబు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, కళ్యాణ చక్రవర్తి, గోసుల నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

పెనుబల్లి, ఫిబ్రవరి 28: టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని టైలర్స్ సంఘం మండల అధ్యక్షుడు ఎస్‌కే.బాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వీఎం.బంజర రింగ్‌సెంటర్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో టైలర్స్‌డేను తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులతో గిరాకీ తగ్గిందని, టైలరింగ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి కృషి చేయలేదని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం టైలర్లకు ఉచిత కరెంట్, హెల్త్‌కార్డులు, కుట్టుమిషన్లు అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి, బాజీ, నాగేశ్వరరావు, స్వర్గం సత్యనారాయణ, ఎస్‌కే.అబ్దుల్, బుర్రి వెంకటేశ్వరరావు, జానీ, గౌస్, అబ్దుల్‌గఫూర్, బాలకృష్ణ, సుబ్బారావు, తడికమల్ల చిరంజీవి, ఖండే సత్యం పాల్గొన్నారు.

వైరాలో..

వైరాలో టైలర్స్ డేలో పాల్గొన్న టైలర్లు

వైరాటౌన్, ఫిబ్రవరి 28: టైలర్స్‌డే పురస్కరించుకుని పట్టణంలో శుక్రవారం జెండాను ఎగరవేశారు. అనంతరం టైలర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు షేక్ నాగుల్‌షరీఫ్, ఉపాధ్యక్షుడు బీ.సునీత, కోశాధికారి ప్రసాద్, కార్యదర్శి షేక్ ఉద్దండు, సహ కార్యదర్శి షేక్ మౌలాలి, గౌరవ సలహాదారులు శ్రీనివాస్, యాకూబ్‌అలి, లక్ష్మణాచారి, నర్సింహారావు, సాంబశివరావు, శివారెడ్డి, బాదుల్లా, పద్మారావు పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ సత్యం మృతి

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 28: సత్తుపల్లి మాజీ జడ్పీటీసీ గాదె సత్యనారాయణ అనారోగ్యంతో పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులోగల ఆయన స్వగృహంలో శుక్రవారం మృతి చెందారు. ఆయన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత సన్నిహితులు. గాదె సత్యం సత్తుపల్లి సొసైటీ అధ్యక్షుడిగా, డీసీసీబీ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయన మృతి పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

వేసవిలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

వేంసూరు, ఫిబ్రవరి 28: వేసవికాలం ప్రారంభమైన దృష్ట్యా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించి అవసరం అనుకుంటేనే బయటకు రావాలని వేంసూరు పీహెచ్‌సీ వైద్యురాలు హిందూప్రియాంక సూచించారు. శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామన్నారు. ఒక లీటర్ వాటర్‌కు ఒక ప్యాకెట్ కలుపుకొని తాగాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, యూడీసీ కల్పన, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

కూసుమంచి, ఫిబ్రవరి 28 : కూసుమంచి మండలం భగత్‌వీడుతండా వాసులు.. చనిపోయిన ఓ వానరానికి అంత్యక్రియలు చేశారు. శుక్రవారం ఉదయం తండాలో ఓ కోతి మృతిచెందిన విషయాన్ని స్థానికులు సోషల్‌మీడియాలో పెట్టారు. దీనికి గ్రామస్తులు స్పందించి వానర కళేబరానికి స్నానం చేయించారు. రంగులు, పూలు చల్లుతూ ఊరేగింపుగా తీసుకెళ్లి అంత్యక్రియలు పూర్తిచేశారు.

'అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు'

బోనకల్లు, ఫిబ్రవరి 28: ఉద్యోగులందరూ అంకితభావంతో తమ విధులు నిర్వహించినప్పుడే సమాజంలో వారికి గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మధిర సివిల్ సప్లయి డీటీ రామచంద్రరావు, బోనకల్లు తహసీల్దార్ కార్యాలయ అటెండర్లు ఆంటోని, పుల్లయ్య పదవీ విరమణ కార్యక్రమం బోనకల్లులో శుక్రవారం జరిగింది. అయితే, ఈ ముగ్గురిని కలెక్టరేట్‌లో కూడా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్